## కంటి వెలుగును ప్రారంభించిన జడ్పిటిసి,ఎంపిపి



కంటి వెలుగును పరిశీలిస్తున్న జడ్పిటిసి, ఎంపిపి

**మేడ్చల్, మార్చి 10. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని శ్రీరంగవరం గ్రామంలో శుక్రవారం కంటివెలుగు కార్యక్రమాన్ని జడ్పిటిసి శైలజ విజయనందరెడ్డి, ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి ప్రారంభించారు. కంటి వెలుగును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్బంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయనందరెడ్డి, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## వంటగ్యాస్ ధరలను పెంచి పేదోడి నడ్డి విరుస్తున్న బిజెపి



వంట గ్యాసు ధరల పెంపుకు నిరసనగా కట్టెల పొయ్యి పైన వంట వార్పు చేసిన జైత్వారం మహిళలు

**కందుకూరు, మార్చి 10, ప్రభాతవార్త:** కేంద్రంలో ప్రధాని నరేంద్రమోది నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం గ్యాసు ధరలను విపరీతంగా పెంచి సామాన్య మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తుందని కందుకూరు జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ అధినాయకత్వం పిలుపు మేరకు శుక్రవారం కందుకూరు మండలంలో వివిద గ్రామాలలో గ్యాస్ దరల పెరుగు దలకు నిరసనగా జరిగిన బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళలు నిర్వహించిన నిరస కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా కొత్తగూడ, జైత్వారం గ్రామాలలో వినూత్న రూపంలో కాలీ గ్యాసు సిలిండర్‌ను పక్కన పెట్టి కట్టెల పొయ్యిపైన పాతకాలంలో పెద్దలు చేసిన విదంగా వంట వార్పు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో మహేశ్వరం మార్కెట్ కమిటీ చేర్మెన్ యస్ సురేందర్‌రెడ్డి, పిఏసిఎస్ చేర్మెన్ డి చంద్రశేఖర్, స్తానిక ప్రజా ప్రతినిదులతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్బంగా మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం ప్రజల అమాయ కత్వాన్ని ఆసరాగా చేసుకుని ఇబ్బడి ముబ్బడిగా వంట గ్యాసు ధరలను పెంచడం ప్రారంబించిదని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ పరిస్తితులకు ఎక్కడ పులిస్టాఫ్ పెడుతుందో అంతు చిక్కడం లేదన్నారు. ప్రధాని నరేంద్రమోది నాయకత్వంలోని బిజిపి ప్రభుత్వం పేదవాడిని కొట్టి పెద్ద వారి జేబులు నింపుతుందన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలన అవలంబిస్తుందని దుయ్య బట్టారు. ఈ విశయంలో తెలంగాణ ప్రజలు అప్రమత్తం కావాలని ప్రజా వ్యతిరేక విదానాలను అవలంబిస్తున్న బిజెపి ప్రభుత్వానికి బుద్ది వచ్చేలా తమ హక్కులను కాపాడుకునేలా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమాలలో స్తానిక ప్రజా ప్రతినిదులు సర్పంచ్ సదాలక్ష్మి, ఎంపిటిసిలు కాకి రాములు, సురేష్, అర్‌బిఎస్ మండల కన్వీనర్ బిఆర్ క్రిష్ణరాం భూపాల్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, పుల్లారెడ్డి, రాజు, పర్వతాలు, డికేఆర్, మహేందర్, వెంకటేష్, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వం చేపడుతున్న పనులు త్వరగా పూర్తి చేయాలి

**-పల్లెప్రగతి,మనబడి పనులను మార్చి 15 లోగా పూర్తి చేయాలి**

**72 కోట్లతో చేపడుతున్న ఇరిగేషన్ పనులు మే 15లోగా పూర్తి కావాలి**

**-ఫెన్సింగ్ లేని ట్రాన్స్‌ఫార్మర్లు ఉండకూడదు**

**-జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లాలో చేపడుతున్న సిసి రోడ్ల నిర్మాణం,మన ఊరు మన బడి,పల్లె పట్టణ ప్రగతి,ఇరిగేషన్ పనుల పురోగతిపై జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎంపిడివోలు,ఎంపిలు,ఎపివోలు,ఫీల్డ్ అసిస్టెంట్,టెక్నికల్ అసిస్టెంట్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వం చేపడుతున్న పనులను మన నిర్లక్ష్యం వల్ల చేయకపోవడంతో ప్రభుత్వానికి చెడు పేరు వస్తుందని అన్నారు. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని అందులో భాగంగా పలెక్ట ప్రగతి కార్యక్రమాన్ని తీసుకొని పల్లె ప్రకృతి వనాలు,నర్సరీలు వైకుంఠధామాలు,డంపింగ్ యార్డులను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు.గతంలో సూచించిన మేరకు పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా 10 రకాల వివిధ పనులను చేపట్టాలని ఆదేశించినప్పటికి కింది స్థాయిలో పని జరగకపోతే ప్రయోజనం ఏంటి అని కలెక్టర్ అధికారులను ప్రశ్నించారు.జాతీయ ఉపాధి హామి పథం కింద ఎన్నో కార్యక్రమాలను చేయాల్సి ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా పనులు జరగడం లేదని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు.మార్చి15 వరకు సూచించిన పనులను పూర్తి చేయాలని తెలిపారు.మార్చి 17 నుండి క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు సూచించిన పనులు సక్రమంగా నిర్వహించనట్లయితే సంబంధిత అధికారులపై వేటు తప్పదని కలెక్టర్ హెచ్చరించారు.మన ఊరు మనబడి కింద చేపడుతున్న ఎన్ఆర్ఈజీఎస్ పనులను మార్చి నెలాఖరులకు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఇప్పటికే పెయింటింగ్ పనులు పూర్తి అయిన వాటి మూడు రోజుల్లో అంచనాలను కలెక్టర్ లాగిన్‌లోని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో మంజూరైన సిసి రోడ్ల పనులకు సంబంధించి మార్చి 15లోపు ఎఫ్టివో జనరేట్ చేసినట్లయితే పనులు చేపడుతున్న సర్పంచ్‌లు,విద్యా కమిటీ చైర్మన్లు, కాంట్రాక్టర్లకు మార్చి31లోపు చెల్లింపులు చేసిన వారం అవుతామని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో 273 సిసి రోడ్లు పనులు పూర్తయ్యాయని 23 సిసి రోడ్ల పనులు ఇంకా గ్రౌండింగ్ చేయలేదని వీటికి సంబంధించిన నివేదికలను సమర్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రస్తుతం పురోగతిలో ఉన్న సిసి రోడ్ల పనులను 100శాతం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో మంజూరైన 16 చెక్కు డ్యాములను మే 15 లోపు పూర్తి కావాలని ఇరిగేషన్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఇరిగేషన్ అధికారులు గ్రామాల్లోని సర్పంచ్‌లు,రైతు సమితి,ఆయకట్టు కింద సాగు చేసే రైతులు,గ్రామపెద్దలలో పాటు ఇతర ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేసి వారి అవసరాలను దృష్టిలో పెట్టుకొని పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.ఇప్పటికే ఇరిగేషన్ పనులు 80శాతం కాగా మిగతా పనులను వారంలోపు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.చెరువులలో పూడికతీత పనులు,చెరువుల బలోపేతానికి అదేవిధంగా పొదల తొలగింపుకై వారంలోపు గ్రామస్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి ప్రణాలిక బద్ధంగా పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.

గ్రామాల్లో ఫెన్సింగ్ లేని ట్రాన్స్‌పార్మర్లు ఉండకూడదని కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.విద్యుత్ ప్రమాదాల వల్ల ఏ ఒక్కరికి ప్రాణహాని జరిగినా క్రిమినల్ కేసులు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.ట్రాన్స్‌ఫార్మర్లకు ఫెన్సింగ్ లేకపోవడం వల్ల మనుషులతో పాటు పశువుల కూడా ప్రాణాహాని ఉంటుందని ఆయన తెలిపారు.

ఇప్పటికే జిల్లాలో 1734 ట్రాన్స్ ఫార్మర్లకు ఫెన్సింగ్ లేదని,నెల రోజుల లోపు ప్రతి ట్రాన్స్‌ఫార్మర్‌కు ఫెన్సింగ్ ఉండేలా చర్యలు అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్‌ఓ అశోక్ కుమార్,డిఆర్‌డిఓ కృష్ణన్,డిపిఓ తరుణ్ కుమార్,డీఈఓ రేణుకా దేవి,వివిధ ఇంజనీరింగ్ శాఖల ఈఈలు తదితరులు పాల్గొన్నారు.

## హిమేశ్‌కు ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డు

**-కలెక్టర్ అమోయ్‌కుమార్ చేతుల మీదుగా సర్టిఫికెట్,మెడల్ అందుకున్న వైనం**



మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ చేతుల మీదుగా ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డును అందుకున్న మాస్టార్ హిమేశ్ చదలవాడ.

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి మార్చి 10, ప్రభాతవార్త** ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ (పిఎం ఆర్‌బిపి) అవార్డును మాస్టార్ హిమేశ్ చదలవాడ మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో 2021 సంవత్సరానికి మాస్టార్ హిమేశ్ చదలవాడకు ఇన్నోవేషన్ కేటగిరిలో భారత ప్రభుత్వం తరపున కలెక్టర్ అందజేశారు. శుక్రవారం నగరంలోని కలెక్టర్ ఛాంబర్‌లో ప్రధాన మంత్రి స్వదస్వార్తితో ఉన్న సర్టిఫికెట్‌తో పాటు మెడల్, ట్యాబ్, వాచ్‌ను ఆయన అందజేశారు. హిమేశ్ చదలవాడ అల్జీమర్ వ్యాధిగ్రస్తుల కోసం రిస్ట్ బ్యాండ్ను తయారు చేశారు. హిమేశ్ తయారు చేసిన రిస్ట్ బ్యాండు ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాలపురస్కార్ అవార్డుకు ఎంపికైంది. దీంతో భారత ప్రధాని స్వయంగ చేసిన సంతకంతో కూడిన సర్టిఫికెట్, మెడల్, ట్యాబ్, శుభా ఆశ్వీరాద్ అని రాసి ఉండి ప్రధాని నరేంద్రమోదీ సంతకంతో ఉన్న వాచ్‌తో పాటు ధ్రువపత్రాన్ని ఆయనకు కలెక్టర్ అందజేశారు.

## మహిళలను గౌరవించాలి : మంత్రి మల్లారెడ్డి



మహిళలకు కానుకలు అందిస్తున్న మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్, మార్చి 10. ప్రభాతవార్త :** మహిళలు అన్ని రంగాల్లో రాణించి సమాజ శ్రేయస్సు కోసం పాటు పడాలని కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలలోని శుక్రవారం మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ సమాజంలో సమభాగమైన మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. ఇంటిని సంబాలించడంతో పాటు ఉద్యోగ, వ్యాపార రంగాల్లో తమ వంతు పాత్ర పోషిస్తూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. మహిళలను గౌరవించి వారి ఎదుగుదలకు తోడ్పాటు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని అన్నారు. ఈ సందర్భంగా మహిళలకు కానుకలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్‌లు దీపిక నర్సింహారెడ్డి, లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్‌లు రమేష్, ప్రభాకర్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మహిళా నేతలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీసు సిబ్బందికి రివార్డులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 10, (ప్రభాతవార్త) :** సైబరాబాద్ పోలీస్ కమీసనరేట్ పరిధిలోని సీసీఎస్ శంషాబాద్ జోన్, సీసీఎస్ బాలానగర్ జోన్, సీసీఎస్ మాదాపూర్ జోన్‌కు చెందిన పోలీసు సిబ్బంది ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు గాను శుక్రవారం సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర అభినందించి రివార్డులు అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... సీసీఎస్ పోలీసులు నేర నివారణ, నేర ఛేదనపై దృష్టి సారించాలన్నారు. క్రైమ్ డిటెక్షన్‌పై రోజు వారి సమీక్షలు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందికి రివార్డులు అందజేశారు. సిబ్బంది ముఖ్యంగ స్థానిక నేరగాళ్లు, అంతర్ రాష్ట్ర ముఠాలపై దృష్టి సారించాలన్నారు. సీసీఎస్ పోలీస్ సిబ్బంది ఇతర రాష్ట్రాల పోలీసులతో సత్సంబంధాల కొనసాగించాలన్నారు. కానిస్టేబుల్ ర్యాంకు సిబ్బందితో ఎస్సై, ఎస్సై ర్యాంకు సిబ్బందితో ఇన్స్‌స్పెక్టార్, ఇన్స్‌స్పెక్టార్ ర్యాంకు సిబ్బందితో క్రైమ్ డిటెక్షన్ విషయంలో టచ్‌లో ఉండాలి అన్నారు. 2022లో 60 శాతం క్రైమ్ డిటెక్షన్ రేటు ఉందన్నారు. 75 నుంచి 80 శాతానికి క్రైమ్ డిటెక్షన్ రేట్ పెరగాలన్నారు. ఉత్తమ పనితీరును ఇలాగే కొనసాగించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర స్థాయిలు సైబరాబాద్ సైబర్ క్రైమ్ స్వింగ్ మొదటి స్థానంలో ఉండాలన్నారు. సిబ్బందికి ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సీపీ అవినాష్ మహంతి, అడ్మిన్ డీసీపీ యోగేష్ గౌతమ్, ఏడీసీపీ క్రైమ్స్ జి.నరసింహారెడ్డి, సీసీఎస్ ఏసీపీ కె.శశాంక్‌రెడ్డి తదితర పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




ఉత్తమ ప్రతిభ కనబర్చిన పోలీసులకు రివార్డులను అందజేస్తున్న సీపీ.

# కార్మికులకు వేతనాలు చెల్లించాలని నిరాహారదీక్ష

**-దీక్షకు ఎంపిపి మద్దతు..దీక్షవిరమణ**

**ఘట్‌కేసర్, మార్చి 10, ప్రభాతవార్త:** పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం వెంటనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో నిరాహారదీక్ష చేపట్టారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా నాయకులు చింతల యాదయ్య, ఎన్.సభితలతో పాటు కార్మికులు నిరాహారదీక్షకు దిగారు. యూనియన్ అధ్యక్షులు చంద్రమౌళి, కార్యదర్శి నర్సింహ్మ, సహాయకార్యదర్శి కనకరాజు, ఎన్‌పిఆర్‌డి కార్యదర్శి కె.చంద్రమోహన్, బిక్షపతి, బి.పద్మ, ఎల్లమ్మ, యాదమ్మ, పద్మ, కిష్టమ్మ, గంగమ్మ, లక్ష్మమ్మ, భారతమ్మ, లావణ్య, రవి, కృష్ణ, సుజాతలు దీక్షలో కూర్చున్నారు. ఎంపిడిఓ అరుణ దీక్ష వద్దకు చేరుకొని కార్మిక యూనియన్ నాయకులతో పెండింగ్ వేతనాల సమస్యపై చర్చించారు. గత 4 నెలలుగా కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడంతో దయనీయస్థితిలో కుటుంబాలను నెట్టుకువస్తున్నారని యాదయ్య, సబితలు ఆందోన వ్యక్తం చేశారు. కార్మికులకు భీమా, ఇఎస్ఐ సౌకర్యం లేదని నిజాం కాలం నాటి వెట్టిచాకిరి చేయిస్తున్నారని మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని జీఓ 51 ప్రకారం సర్కారు తెలచ్చిందని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎంపిడిఓ అరుణ తమ దీక్షను భగ్నం చేయడానికి పోలీసులకు చెప్పి బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. దీక్షలో సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. ఈసందర్బంగా ఆమె అందించిన సేవలను కొనియాడారు. అనంతరం ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి చేరుకొని కార్మికులకు మద్దతుగా దీక్షలో కూర్చుని నిరసన తెలిపారు. కార్మికుల పెండింగ్ వేతనాలపై గత కొన్ని నెలలుగా అధికారులకు తెలియజేసినా పట్టించుకోవడం లేదని ఆయన వాపోయారు. చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషిస్తున్న కార్మికులు నెలనెలా వేతనాలు అందకుంటే ఏలా బ్రతుకుతారని ఆయన ప్రశ్నించారు. కార్మికులకు బిజెపి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం యూనియన్ నాయకులకు, కార్మికులకు నిమ్మరసం ఇచ్చి నిరాహారదీక్షను విరమింపజేశారు. ఈకార్యక్రమంలో సీబీఎఫ్‌సీ సభ్యులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ మాయ నరేశ్, వార్డుసభ్యులు బేలె సురేశ్, నాయకులు కొమటిరెడ్డి ప్రవీన్‌రెడ్డి, పంచాయతీ పారిశుద్య కార్మికులు పాల్గొన్నారు.




ఘట్‌కేసర్ మండల కార్యాలయం వద్ద నిరాహారదీక్ష చేస్తున్న సీఐటియు నాయకులు (దీక్ష విరమింపజేయిస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి)

## మిట్టకంకల్‌లో ఘనంగా సామూహిక యజ్ఞాలు

**పూడూరు, మార్చి 10, ప్రభాతవార్త :** పూడూరు మండల పరిధిలోని మిట్టకంకల్ గ్రామ హనుమాన్ మందిరం ఆవరణలో శుక్రవారం సామూహిక యజ్ఞాలు ఘనంగా జరిగాయి. మూడు రోజులపాటు జరుగుతున్న అభయాంజనేయ స్వామి విగ్రహ పున: ప్రతిష్ఠాపన కార్యక్రమాల్లో భాగంగా రెండవరోజు ఉదయం వేధ పండితుల మంత్రోత్సరణల మధ్య స్థాపిత దేవతా,మన్యు పావన రుద్ర,నవగ్రహ విశేష మూలమంత్ర హోమాలు,అష్టోత్తర కలశపంచగవ్య స్నపనము,హారతి తీర్థ ప్రసాద వితరణ,కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం స్థాపిత దేవతాపూజలు,సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ,ధాన్య,ఫల, పుష్పశయ్యదివాసాలు, అవధారలు, హారతి మంత్రపుష్పం,తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్బంగా సర్పంచ్ మొర్రి శ్యాంకుమార్,ఉప సర్పంచ్ భేరి రాంచెంద్రయ్య,వార్డు సభ్యులు అనురాధ, మల్లేశ్వరి, రుక్కమ్మ,రాజు,సరళ,అరుణ, మాణిక్యంతో పాటు గ్రామ పెద్దలు అంజనేయులు,బందయ్య,శ్రీను,నర్సింలు,గోపాల్,లింగం,సత్యనారాయణ,సత్యయ్య,దేవయ్యలతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా హాజరైన భక్తులకు ఆలయ కమిటీ అద్వర్యంలో అన్న దాన కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి సమయంలో కద్మూరు,మిట్టకంకల్,కొమరబండ,సోమన్‌గుర్తి,గంగ్యాడ,గొల్లూరుగూడ,రేగడి చిల్కమర్రి తదితర గ్రామాల భజన మండలీలు పాల్గొని రాకంచెర్ల శ్రీ వెంకటదాసులవారి సంకీర్తనలు ఆలాపించారు.దీంతో గ్రామం అంతా హనుమాన్ నామ స్మరణతో మార్మోగింది.శనివారం అభయాంజనేయ స్వామి విగ్రహ,ధ్వజస్తంభం,బొడ్రాయి పున: ప్రతిష్ఠ,నవగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలతో పాటు స్థాపిత దేవతా పూజలు,హోమాలు,గర్త సంస్కారం,యంత్ర ప్రతిష్ఠ,దృక్‌బలిదిక్‌బలి, పూర్ణాహుతి ,అలంకారం హారతి అవభృత్‌స్నానం,ఆశీర్వచనం,తీర్థ ప్రసాద వితరణ,ఋత్విక్ సన్మానం కార్యక్రమాలు ఉంటాయని,ఇట్టి కార్యక్రమాలకు భక్తులు భారీ ఎత్తున హాజరై జయప్రదం చేయాలని నిర్వాహకులు విజ్ఞపి చేశారు.



పూడూరు మండలం మిట్టకంకల్ గ్రామంలో జరుగుతున్న యజ్ఞాల్లో పాల్గొన్న భక్తులు,తదితరులు

## దేవుని పడకల్‌లో వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**తలకొండపల్లి మార్చి10,ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలను అలమర్చుకోవాలని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పేర్కొన్నారు.శుక్రవారం తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్ శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై పార్టీ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్, ఎఎంసి చైర్మన్ శ్రీనివాస్ రెడినడ,ఆలయ చైర్మన్ లట్టుపల్లి రాజకుమార్,ఈఓ మోహన్ రావు,మండల పార్టీ అధ్యక్షుడు కుమ్మరి శంకర్‌లతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.అదే విధంగా మాజీ ఎమ్మెల్యే వంశీ చంద్ రెడ్డి, ఎంపిపి తిర్మణి నిర్మల శ్రీశైలం గౌడ్ పాల్గొని స్వామి దర్శించుకున్నారు.ఈ బ్రహ్మోత్సవాలలో సీనియర్ నాయకుడు ఒరుగంటి వెంకట్ రెడ్డి, సర్పంచ్ శ్రీశైలం,ఉప సర్పంచ్ తిరుపతి ,శ్రీశైలం యాదవ్,బాల కుమార్ గౌడ్,మోహన్ రెడ్డి,ఆంజనేయులు,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి,కాస శ్రీనివాస్ రెడ్డి,యట నర్సింహా,గట్ల కేశవరెడినడ,చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి,వెంక స్వామి, సాయిరాము మెడికల్ ఆమనగల్లు రాము,హార్చకులు పరవస్తూ గోపాల చార్యులు,శ్రీనివాస్ చార్యులు,రామ చార్యులు,ఆనంద్,చెక్రవర్తి ,మాదారం కన్నయ్య,ఆదిత్య సరికొండ శ్రీనివాస్ చార్యులు,కిరన్ ,శేషాద్రి,హర్ష,పాణింద్ర,సంతానం సర్పంచ్,శ్రీశైలం,ఉప సర్పంచ్ తిరుపతి,హరిజన భక్తులు,తదితరులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

## అటవీ భూములకు రక్షణగా ఫెన్సింగ్ పనులు చేపట్టాలి

**-జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి**

**వికారాబాద్, మార్చి 10, ప్రభాతవార్త:** జిల్లాలోని అటవీ భూములు ఆక్రమణలు జరగకుండా ఫెన్సింగ్ ప ంలు చేపట్టి నెల రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, డీఎఫ్ఓ రాహుల్‌జాదవ్ లతో కలిసి డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ భూములు ఆక్రమణకు గురికాకుండా ఉండేందుకు ఇట్టి సమావేశాన్ని ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించాలన్నారు. అటవీ భూములు, చెట్లతో పాటు వన్య ప్రాణులు కాపాడుకోవాల్సిన అవసరం అధికారులపై ఉందన్నారు. ఆర్ఓఆర్ చట్టం ప్రకారం అర్హులకు పోడు భూముల పట్టాలు ఇవ్వనున్నందున, బౌండరీ పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలన్నారు. రెవెన్యూ, ఫారెస్ట్ బౌండరీల సమస్యలు పరిష్కరించడంతో పాటు పి.ఆర్, ఆర్.అండ్.బీ రోడ్ల సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. అటవీ భూములు ఇకముందు ఆక్రమణకు గురికాకుండా ఫారెస్ట్ అధికారులు తహసీల్దార్ లు సమన్వయంతో పనిచేసి బౌండరీలు ఏర్పాటు చేయాలన్నారు. ఇప్ప టికే కబ్జాలో ఉన్న వ్యక్తుల ం ఇబ్బంది కలగకుండా నచ్చజెప్పి బౌండరీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఫెన్సింగ్ కంటే ముందు గ్రామాలలో ప్రజలతో సమావేశాలు నిర్వహించి, వారికి నచ్చజెప్పి బౌండరీలో ఫిక్స్ అయిన తర్వాత పోడు భూముల పట్టాలు జారీ చేయుటకు వీలు పడుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లాలో దాదా పు 40 శాతం ఫెన్సింగ్ పనులు పూర్తయినట్లు కలెక్టర్ తెలిపారు. ఏమైనా సమస్యలు తలెత్తితే పోలీసు అధికారులు సామరస్యంగా సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఇట్టి పనులపై ప్రతివారం సమీక్ష నిర్వహిస్తారని, యుద్ధ ప్రాతిపదికన నెల రోజు లలో జిల్లాలోని అటవీ భూములకు బౌండరీల ఏర్పాటు ప ంలు పూర్తి చేయాలని ఆదేశించారు. అటవీ శాఖకు ఫారెస్ట్ రేంజ్‌ల వారిగా గత ఐదు సంవత్సరాలుగా మంజూరైన నిధులు, చేపట్టిన ప ంల పూర్తి వివరాలు అందించాలని కలెక్టర్ ఆదేశిం చారు. గ్రామ పంచాయతీల లోని హరితహారం నర్సరీలు బాగా లేవని, ప్రతి నర్సరీకి ఒక బీట్ ఆఫీసర్‌ను కేటాయించి నర్సరీలు పర్యవేక్షించేలా చూడాలన్నారు. గ్రామ కార్యదర్శులకు నర్సరీల నిర్వహణపై తగు సూచనలు సలహాలు అందించాలని అన్నారు. అటవీ సంరక్షణ కొరకు అన్ని శాఖలు కలిసి పనిచేయాలని, అడవులు కాపాడుకుంటెనే భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల ద్వారా ప్రజలకు మేలు జరిగేలా పనిచేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోటాజి, మైన్స్ ఏడీ సాంబశివరావు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి



సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దారు జ్యోతి

**ఆమనగల్లు, మార్చి10, ప్రభాతవార్త:**
సమాజంలో మహిళల పట్ల నెలకొన్న అపోహాలు విడనాడి తమలోని ప్రతిభపాటవాలతో అన్ని రంగాలలో రాణించాలని ఆమనగల్లు తహశీల్దారు జ్యోతి అన్నారు. విశ్వవ్యాప్తంగా పురుషులకు సమానంగా రాణిస్తుండడం గర్వకారణమని, ప్రతి స్త్రీ మనోధైర్యం, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. శుక్రవారం ఆమనగల్లు మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో స్థానిక ఐసిడిఎస్ కార్యాలయ ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సిడిపిఓ సక్కుభాయి అధ్యక్షతన జరిగిన వేడుకలకు స్థానిక తహశీల్దార్ జ్యోతి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈసందర్భంగా పలువురు మహిళలను శాలువాతో సత్కరించి సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో అధికారి జ్యోతి మాట్లాడుతూ మహిళలు సాధికారిత దిశగా సాగాలని పిలుపునిచ్చారు. సామాజికంగా, ఆర్థికంగా ఎదగాలని, లింగ వివక్షకు గురికాకుండా ఎంచుకున్న రంగాలలో మహిళలు ఆత్మవిశ్వసంతో రాణించాలని సూచించారు. ఈసంధర్భంగా సిడిపిఓ సక్కుభాయి ఆధ్వర్యంలో పలు చోట్ల మొక్కలు నాటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పరిధిలోని కార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు బృహత్తర కార్యం : సర్పంచ్ మహబూబి



కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్, ఎంపిపి

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 10,(ప్రభాతవార్త):**
కేసీఆర్ చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం ఒక బృహత్తర కార్యమని జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఇంద్రానగర్ మహబూబి కొనియాడారు. శుక్రవారం గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపిపి యాదమ్మతో పాటు ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆమె కంటి పరీక్షలు చేయించుకున్నారు. గ్రామంలో ఈ నెల 15వరకు శిబిరం కొనసాగుతుందని గ్రామస్తులందరు కంటి పరీక్షలు తప్పని సరిగా చేయించుకోవాలని అన్నారు. శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకున్నవారికి సరైన అద్దారు ఇవ్వనున్నట్లు వివరించారు. కంటి సమస్యలు ఉన్నవారు డాక్టర్ల సూచన మేరకు పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామీణుల ఆరోగ్యం దృష్ట్య ఎంతో శ్రద్ధ కనబరుస్తున్నారని తెలిపారు. భవిష్యత్తు కాలంలో గ్రామీణుల ఆరోగ్యంపై మరింత చొరవ చూపడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో శిబిరం ఏర్పాటు చేయడానికి కృషి చేసిన ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు హాఫీజ్, నాయకులు అక్రమ్, రాములు, లక్ష్మణ్, శేఖర్, జబ్బార్, వెంకటేష్, తదితరులు పాల్గొనారు.

## ఏపిజీవిబిలో ఖాతాదారులకు మెరుగైన సేవలు

**-బ్యాంక్ చైర్మన్ కొండూరు ప్రవీణ్‌కుమార్**



ఆకుతోటపల్లి గ్రామంలో ఖాతాదారులనుద్దేశించి సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ కొండూరు ప్రవీణ్‌కుమార్

**ఆమనగల్లు, మార్చి10, ప్రభాతవార్త:**
ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్‌లో ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తున్నట్లు బ్యాంక్ చైర్మన్ కొండూరు ప్రవీణ్‌కుమార్ అన్నారు. అన్ని రకాల రుణాలు అందిస్తూ ఖాతాదారుల మన్ననలను పొందుతున్నామని, ప్రజలలో ఏపీజీవిబి బ్యాంక్‌పై ఉన్న విశ్వాసాన్ని వమ్ము చేయకుండా మారుతున్న కాలనుగుణంగా సేవలలో మార్పులు తీసుకువస్తూ ఖాతాదారులకు సేవలందిస్తున్నామని ఆయన వివరించారు. ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామంలో ఏపీజీవిబీ బ్యాంక్ సొంతభవనం నిర్మాణ భూమిపూజలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై గ్రామ సర్పంచ్ శ్రీపాతి రజితాశ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధుసమన్వయ సమితి మండల కన్వీనర్ నిట్టనారాయణ, నాగర్‌కర్నూల్ రీజినల్ మేనేజర్ భీమ్‌సేమ్‌రావు, ఐటీ ఆఫీసర్ శశికుమార్, డిఓ ఆడిట్ శివకుమార్, ఆకుతోటపల్లి బ్యాంక్ మేనేజర్ శశిధర్‌రెడ్డిలతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో చైర్మన్ ప్రవీణ్‌కుమార్ ఖాతాదారులనుద్దేశించి ప్రసంగించారు. ఈమేరకు ఆయన బ్యాంక్‌లో లభిస్తున్న సేవలను వివరించారు. కేవైసి అకౌంట్, డిపాజిట్‌లపై వడ్డీ రేట్లు, పొదుపు సంఘాలు, పంట రుణాలు, రెన్యూవల్స్, వివిధ భీమా రకాల గురించి ఖాతాదారులకు అవగాహన కల్పించారు. కాగా బ్యాంక్ భవన నిర్మాణానికి గ్రామానికి చెందిన శ్రీపాతి రాజిరెడ్డి, జంగారెడ్డిలు స్థలాన్ని విరాళంగా అందజేశారు. ఈసంధర్భంగా బ్యాంక్ అధికారులు, ప్రజల సమక్షంలో స్థల దాతలను ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో సర్పంచులు లాలకోట భారతమ్మ, నర్సింహ్మగౌడ్, మాజీ సర్పంచ్ దేవేందర్‌రావు, మాజీ ఎంపిటీసి రాములు, కొండల్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, పాపిరెడ్డి, వల్లభదాసు తిరుపతయ్యగౌడ్, ఎంఎ అజీమ్, గోవిందు, కొండయ్య, నర్సింహ్మ, రోజారాణి ఉన్నారు.

## పాఠశాలను సందర్శించిన సర్పంచ్ మహబూబి

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 10,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఇంద్రానగర్ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం సర్పంచ్ మహబూబి సందర్శించారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగ పాఠశాలలో జరిగిన అభివృద్ధి పనులను ఆమె పరిశీలించారు. పాఠశాలను ముస్తాబు చేయడంపై ఆమె సంతోషం వ్యక్తం చేశారు. కుమారుడు అక్రమ్ ఆద్వర్యంలో చేపట్టిన పాఠశాల అభివృద్ధి పనులపై ఆమె అభినందించారు. స్వంత ఖర్చులతో విద్యార్థులకు వసతులు కల్పిస్తున్నట్లు అక్రమ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉప సర్పంచ్ శేఖర్ ఉన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న సర్పంచ్ మహబూబి

# సావిత్రిభాయి పూలె వర్ధంతి

**తెలంగాణ ఐక్యవేదిక బిసి సంఘం ఆధ్వర్యంలో**

**కడ్తాల్, మార్చి 10 ప్రభాతవార్త :** కడ్తాల్ మండల కేంద్రంలోని బిసి సంఘాల సంక్షేమ సంఘం తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వ ర్యంలో భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు, చదువులతల్లి సావిత్రి భాయి పూలె వర్ధంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారి విగ్రహా లకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త కుల, మత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించి మహిళలకు చదువు నేర్పిన మహనీయురాలు. దేశ ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు ఎర్రోళ్ల రాఘవేందర్, బిసి సంఘం నాయకులు ముడిరవి, ఎంపిటిసి సభ్యులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ ముదిరాజ్, డిసిసి కార్యదర్శి బిక్యనాయక్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిచ్చనాయక్, వివేకానంద యూత్ అధ్యక్షులు మాధవులు, నాయకులు దాసు అనిల్‌కుమార్, రామచంద్రయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు జాంగిర్‌బాబా తదితరులు పాల్గొన్నారు.



సావిత్రిభాయి పూలె వర్ధంతి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

**తలకొండపల్లి మండలంలో**

**తలకొండపల్లి మార్చి10,ప్రభాతవార్త :** సమాజంలో స్త్రీలపై జరుగుతున్న అఘాయిత్యాలు దారుణాలు అణిచివేతలను అరికట్టడానికి అలుపెరగని పోరాటం చేసి మహనీయురాలు సావిత్రి బాయి అని ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్ కొనియాడారు. శుక్రవారం తలకొండపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆవరణలో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



మండల పరిషత్‌లో సావిత్రిబాయికి నివాలులర్పిస్తున్న దృశ్యం

# దృష్టిలోపాల నివారణకు కంటివెలుగు దోహదం



ఘట్‌కేసర్ అంబేద్కర్ భవన్‌లో కంటివెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్, కమిషనర్ వేమనరెడ్డి, కౌన్సిలర్ పద్మారావు

**ఘట్‌కేసర్, మార్చి 10, ప్రభాతవార్త:**
కంటివెలుగుతో దృష్టిలోపాలను నివారించుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ అంబేద్కర్ భవన్‌లో శుక్రవారం రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా 34వ రోజు నేత్ర శిభిరాన్ని ఆమె కమీషనర్ పి.వేమనరెడ్డి, కౌన్సిలర్ మేకల పద్మారావులతో కలిసి పరిశీలించారు. కంటిచూపు సమస్యలతో బాధపడుతున్న వారు కంటి వెలుగు శిభిరంలో నేత్ర పరీక్షలు చేయించుకొని కళ్ల జోళ్లు పొందాలని ఆమె సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణాలో అంధత్వ నివారణకు గాను దేశంలో ఎక్కడా లేని విధంగా కంటివెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కంటిపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో నేత్ర వైద్యురాలు శ్రేయ, పిహెచ్ఎన్ విమల రెడ్డి, ఆప్తమాలజిస్ట్ శిరీష, ఎఎన్ఎంలు విజయ, రాజేశ్వరీ, ఆశావర్కర్లు ధనలక్ష్మి, మేఘమాల, వార్డుఇంచార్జ్ రాకేశ్, బిల్‌కలెక్టర్ కందుల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి



కరీంగూడలో కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న సర్పంచ్ కౌకట్ల గోపాల్‌రెడ్డి

**కీసర, మార్చి10, ప్రభాతవార్తః**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ వినియోగించుకొని విజయవంతం చేయాలని సర్పంచ్ కౌకుట్ల గోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కరీంగూడ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పౌరులందరికి ఐ స్క్రీనింగ్ చేస్తారన్నారు. చూపు లోపాలను సరిదిద్దడానికి అవసరమైన అన్ని కేసులను ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేస్తారన్నారు. ఇతర కంటి సమస్యల అన్ని సేవలు ఉచితంగా అందిస్తారన్నారు. అవసరమున్న వారికి మందులు ఇస్తారన్నారు. తీవ్రమైన కంటి వ్యాధుల నివారణపై పౌరులకు అవగాహన కల్పిస్తారన్నారు. మండలంలోని పలు గ్రామాల్లోని పేద, మధ్య తరగతి ప్రజలకు కంటి పరీక్షలు 100 రోజలు పాటు నిర్వహించి మందులు, కంటి అద్దాలను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మాధవరెడ్డి, పంచాయతీ కార్యదర్శి దివ్య, వార్డు సభ్యులు కందాడి ఉమ, దేశం పరమేష్, బొల్లి శ్రీను, ఆర్వపల్లి సునీత, కో ఆప్షన్ సభ్యులు దేశం లక్ష్మీ, డాక్టర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సమాజ నిర్మాణం కోసం కలిసి కట్టుగా పాటుపడుదాం



కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

**మేడ్చల్, మార్చి 10. ప్రభాతవార్త ః** ఇంటితో పాటు సమాజాన్ని ముందుండి నడిపిస్తున్న మనమందరం రేపటి ఉత్తమ సమాజ నిర్మాణం కోసం కలిసి కట్టుగా పాటుపడుదామని మేడ్చల్ ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి, జడ్పిటిసి శైలజ విజయనంద రెడ్డి, సీఎంఆర్ విద్యా సంస్థల డైరెక్టర్లు ప్రీతిరెడ్డి, శాలినిరెడ్డి అన్నారు. మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ మహిళలకు ఒక్క రోజు కాకుండా సంవత్సరం పొడవునా గౌరవం ఉండాలని అన్నారు. దేనిలోని బయపడకుండా ముందుకు సాగి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మాజీ జడ్పిటిసి శైలజ హరినాథ్, ఎంపిడిఓ పద్మావతి, ఎంఈఓ వసంత, సర్పంచ్ గీతారెడ్డి, శ్యామలరెడ్డి, నర్మదారెడ్డి, మహిళ నేతలు పాల్గొన్నారు.

## బంగారు ఆభరణాలు చోరీ..

**-దొంగను పట్టుకుని రిమాండ్ తరలించిన పోలీసులు**



నిందితున్ని మీడియా ముందు ప్రవేశపెట్టిన పోలీసులు

**షాబాద్, మార్చి 10, ప్రభాతవార్త :**
ఇంట్లో ఎవరు లేని సమయంలో బంగారు అభరణాలు చోరి చేసిన దొంగను పట్టుకుని రిమాండ్ తరలించిన సంఘటన షాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. షాబాద్ పోలీస్ ఇన్స్పెక్టర్ గురువయ్యగౌడ్ తెలిపిన వివరాల మేరకు.... మండల పరిధిలోని పోతుగల్ గ్రామానికి చెందిన కేశపల్లి సుజాత ఈనెల 4న గులాబీ పూలు కోసేందుకు తన కొడుకుతో కలిసి రాత్రి12గంటలకు వ్యవసాయ పొలానికి వెళ్లారు. వారు తిరిగి పనులు ముగించుకుని ఒకటిన్నరకు ఇంటికి వచ్చారు. మీ ఇంటి ప్రహరి గోడను ఇదే గ్రామానికి చెందిన కేశపల్లి నవీన్‌రెడ్డి రాత్రి దూకి వెళ్తుండగా మేము చూస్తామని పక్కింటి వారు సుజాతకు తెలిపారు. సుజాత ఇంట్లోకి వెళ్లి అల్మారాను తెరిచి చూడగా అందులో నాలుగు తులాల బంగారు నెక్లెస్ కనపడలేదు. వెంటనే ఆమె షాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు నవీన్‌రెడ్డిని అదుపులోకి తీసుకుని అతని నుండి దొంగలించబడిన నాలుగు తులాల బంగారు నెక్లెస్‌ను స్వాదీనం చేసుకుని నింధితున్ని రిమాండ్‌కు తరలించారు.

## బీఆర్ఎస్ దిగజారుడు రాజకీయాలు

**మహేశ్వరం, మార్చి 10, (ప్రభాతవార్త) :** తుక్కుగూడ మున్సిపాలిటీ శ్రీ నగర్‌లోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో స్థానిక బీఆర్ఎస్ నాయకులు అడ్డంకులు సృష్టించి రాక్షసానందం పొందారని, స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి దిగజారుడు రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్‌గౌడ్ ఆరోపించారు. శుక్రవారం శ్రీనగర్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కళ్యాణోత్సవం రోజు ఎదుర్కోళ్ల రోజు, రథోత్సవం రోజు దుర్బుద్ధి,, దురాలోచనతో దుర్మారంగా ప్రవర్తించారని, రథం దగ్గర బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కొబ్బరి కాయ కొట్టకుండా అడ్డుకున్నారని, మద్యం తాగి రథోత్సవంలో రచ్చ చేశారని అన్నారు. అల్లరిమూకలను ప్రోత్సహించటం వల్ల మంత్రి ప్రతిష్ట దిగజారుతుందని పేర్కొన్నారు. దేవాలయానికి 48 ఎకరాల స్థలం ఉండగా బీఆర్ఎస్ నాయకులు రాత్రికి రాత్రి గోడలు కట్టి 16 ఎకరాలు నష్టపోవడానికి కారకులయ్యారని, ఇక్కడ ఎకరం పది కోట్ల డిమాండ్ ఉందని గుర్తు చేశారు. దేవాలయం భూములపై కన్నేసిన బీఆర్ఎస్ నాయకులు అక్రమాలకు పాల్పడుతుంటే బీజేపీ సహించేది లేదని హెచ్చరించారు. దేవాలయ భూములు అంగులం కూడా వదలమని, ట్టిన గోడను మార్చి 31లోగా కూల్చివేయకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని అన్నారు. దేవాలయ భూములపై కన్నేసిన బీఆర్ఎస్ మతతత్వ రాజకీయాలు పాల్పడుతుందని, పహాడి షరీఫ్‌వద్ద ఏర్పాటు చేస్తున్న ఫ్రూట్ మార్కెట్‌ను అడ్డుకుంటామని, బార్కస్‌ను మహేశ్వరం తెచ్చే ప్రమాదం ఉందని, ప్రజలంతా అప్రమత్తం కావాలని సూచించారు. డబుల్ బేడ్ రూం ఇండ్లలో అరాచక శక్తులు చొరబడే కుట్రను తిప్పికొడ్తామని చెప్పారు. ఎన్ని ఇబ్బందులు సృష్టించి దిగజారుడు రాజకీయాలకు పాల్పడినా వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా, ప్రశాంతంగా జరగడానికి సహకరించిన భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ కె.మధుమోహన్, కౌన్సిలర్లు బి.యాదగిరిరెడ్డి, బాకినిలాస్, బీజేపీ నాయకులు ఆర్.మధు స్మితారెడ్డి, జె.సుధాకర్, శ్రీనివాసులునాయక్, పాల్గొన్నారు.

## సావిత్రిబాయి జయంతిని ఉపాధ్యాయ దినంగా గుర్తించాలి

**హుస్నాబాద్, మార్చి 10, ప్రభాతవార్త :** సావిత్రిబాయిపూలే జయంతిని ఉపాధ్యాయ దినంగా గుర్తించాలని ప్రజా సంఘాల నాయకులు కేడం లింగ మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సావిత్రి బాయిపూలే 126వ వర్ధంతిని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రజా సంఘాలు ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా వారు సావిత్రిబాయిపూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిచారు. అనంతరం మాట్లాడుతూ స్వాతంత్ర్యానికిముందే దేశంలో నెలకొన్న అనేక సామాజిక రుగ్మతలను రూపు మాపటానికి వారు కృషి చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు మక్కెర సంపత్, వడ్డెపల్లి మల్లేశం, కొమురయ్య, యాదయ్య, చంద్రమౌళి, వెన్న రాజు, రవీందర్, మాడిశెట్టి శ్రీధర్, పోలోజు రవీందర్ పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలి

**-మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న**

**హుస్నాబాద్, మార్చి 10, ప్రభాతవార్త :** మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న, సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి అన్నారు. శుక్రవారం హుస్నాబాద్‌లో ముందడుగు మహిళా ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలనారు. ఈ కార్యక్రమానికి తనను ఆహ్వానించిన సంఘం ప్రతినిధులకు మంజులరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండవ వార్డు కౌన్సిలర్ బోజు రమాదేవిరవిందర్, ఫెడరేషన్ అధ్యక్షురాలు శేశమ్మ, భూమిక ఫెడరేషన్ అధ్యక్షురాలు ఆశలతతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నూతన డ్యుయల్ డిగ్రీని పూర్తి చేసుకునే అవకాశం

శామీర్ పేట మార్చి10, ప్రభాతవార్త : మెల్‌బోర్న్ విశ్వవిద్యాలయం భారతీయ విద్యార్థులకు నూతన బ్యాచెలర్ ఆఫ్ సైన్స్ డ్యుయల్ డిగ్రీని పూర్తి చేసుకునే అవకాశాన్ని ఇస్తుంది. ఈ ఘనత చెన్నైలోని మద్రాసు విశ్వవిద్యాలయం, సావిత్రీబాయి పూలే పుణె విశ్వవిద్యాలయం, మరియు గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ (హైదరాబాద్)తో పెంపొందించుకున్న భాగస్వామ్యాలది అయి ఉంటుంది. కొత్త డ్యూయల్ డిగ్రీలో నమోదు చేసుకునే విద్యార్థులు మొదటి రెండు సంవత్సరాలు ఇండియాలో చదువుతూ..ఆ తర్వాత రెండు సంవత్సరాలు మెల్‌బోర్న్ క్యాంపస్ యందు చదువుతూ తమ డిగ్రీని స్వదేశంలో మరియు విదేశంలో పూర్తి చేసుకోగలిగి ఉంటారు. వారు తమ చదువును విజయవంతంగా పూర్తి చేసుకోగానే, మెల్‌బోర్న్ విశ్వవిద్యాలయం నుండి భారతీయ విద్యార్థులకు బ్యాచెలర్ ఆఫ్ సైన్స్ డిగ్రీ ప్రధానం చేయబడుతోంది. అదనంగా భారతీయ విద్యార్థులు తమ అంతిమ సంవత్సరంలో ఆరు మాస్టర్స్ సబ్జెక్టులను చదువుకోవచ్చు తద్వారా వారు సైన్స్ ఇంజినీరింగ్ ప్రజారోగ్యం మరియు డేటా సైన్స్‌తో సహా ఒక కూర్పు సబ్జెక్టుల నుండి వేగవంతమైన మాస్టర్స్ డిగ్రి పొందవచ్చు. మెల్‌బోర్న్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డంకన్ మాస్కెల్ ముంబైలో ఈ డ్యుయల్ డిగ్రిని ప్రకటించారు.

## పాఠశాలకు మైక్‌సెట్ అందజేత

**మిరుదొడ్డి, మార్చి 10, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అరెపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య సొంత ఖర్చులతో రూ.11 వేల విలువ చేసే మైక్‌సెట్‌ను అందించారు. ఈ సందర్భంగా ఆయనను పాఠశాల బృందం శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపిపి గజ్జల సాయిలు, జడ్పీటిసి సూకురి లక్ష్మీలింగం, మండల పార్టీ అధ్యక్షులు తోట అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడిగా బానావత్ రమేష్



**తలకొండపల్లి మార్చి10, ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడిగా బానావత్ రమేష్ నియమించారు. శుక్రవారం తలకొండపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు డోకూరు ప్రభాకర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు భగవాన్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నాడు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ...నాకు బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శయశక్తులా పని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ అధ్యక్షుడు దశరథం, అజీమ్ మండల మైనార్టీ అధ్యక్షుడు అరిఫ్, మాజీ ఉప సర్పంచ్ చెన్నకేశవులు, యూత్ కాంగ్రెస్ నాయకులు శివ కుమార్ గౌడ్, వెంకట్ గౌస్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం బిజెపితోనే సాధ్యం



ఉపాధ్యాయులకు కరపత్రాలు అందజేస్తున్న కంజర్ల ప్రకాష్

**షాబాద్, మార్చి 10, ప్రభాతవార్త :**
ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి బీజేపీ బలపర్చిన అభ్యర్థినే గెలిపిద్దామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్ తెలిపారు. శుక్రవారం మండలంలోని రేగడిదోస్వాడ, హైతాబాద్, తాళ్లపల్లి పాఠశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థిగా ఎ.వెంకటనారాయణరెడ్డికి మద్దతుగా ఓటు వేయాలని ప్రచారం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణలో ఉపాధ్యాయుల కుటుంబాలు రోడ్డు మీదికి వచ్చి పోరాటం చేయాల్సిన పరిస్థితి తెచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు ఎప్పుడు కూడా సిలబస్ పాఠ్య పుస్తకాలు ఇవ్వడంలో ఏ ప్రభుత్వం విఫలం కాలేదని, కేసీఆర్ ప్రభుత్వం మాత్రం అకాడమిక్ ఇయర్ మొదలైన మూడు నెలల దాక పుస్తకాలు ఇవ్వలేదన్నారు. మార్చి 13న జరిగే ఎన్నికల్లో విద్యావంతులైన ఉపాధ్యాయులు ఆలోచించి బీజేపీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలన్నారు. ఈకార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, బీజేవైఎం స్వచ్ఛభారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము, బీజేవైఎం జిల్లా కార్యదర్శి మహేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 10,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సాధన పుట్టిన రోజు సందర్భంగా నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన జాలారి శేఖర్ కుమార్తె సాధన రెండవ పుట్టిన రోజు సందర్భంగా సీఆర్‌పి నరేందర్ విద్యార్థులకు చిరు సహాయాన్ని అందించారు. పుట్టిన రోజు వేడుకలకు వృధా ఖర్చులు చేయకుండ సమాజిక సేవా కార్యక్రమాలు చేయాలని ఉపాధ్యాయులు వెంకట్‌రావు, నవీన్‌రెడ్డిలు కోరారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

**తలకొండపల్లి మార్చి10, ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామానికి చెందిన బిజెపి సినియర్ నాయకులు ఆయిల్ నిరంజన్ గౌడ్ తండ్రి అయిల్ అనంత్ రాములు గౌడ్ మరణించడంతో ఈ విషయం తెలుసుకున్న జాతీయ ఓబిసి మాజీ కమిషన్ సభ్యులు ఆచారి పిలుపు మేరకు బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం చెప్పి 3వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తిరుమణి రవి గౌడ్, ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రదన సర్పంచ్ బక్కి కుమార్, ఎంపిటిసి సభ్యులు హేమరాజు, సీనియర్ నాయకులు కిసాన్ మోర్చా శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సుదర్శన్ ,రాఘవేందర్ గౌడ్, మల్లేష్ గౌడ్, విజయ్ ,బూత్ కమిటీ అధ్యక్షుడు నరసింహ, చంద్రశేఖర్, అజయ్ చారి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో :** వెల్జాల్ గ్రామానికి చెందిన ఆయిల్ అనంత రాములు గౌడ్ అనారోగ్యంతో మరణించడంతో ఉప సర్పంచ్ అజీజ్ ద్వారా విషయం తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిసూనత ఉప్పల ట్రస్ట్ ద్వారా 3వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి అంబాజీ, ఉప సర్పంచ్ అజీజ్ ,నాయకులు కృత్రా మోని చంద్రయ్య, చర్ల రామ్ రెడ్డి, ఎండి తారద్దీన్, ఏ.నిరంజన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీలు పదోన్నతుల ప్రక్రియ ప్రారంభించాలి



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

**శంకర్‌పల్లి, మార్చి 10, ప్రభాతవార్త :**
ఎమ్మెల్సీ ఎన్నికల అనంతరం బదిలీలు పదోన్నతుల ప్రక్రియ ప్రారంభించాలని టీయూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునందన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండల పరిధిలోని వివిధ పాఠశాలలో పర్యటించి మల్లారెడ్డిని గెలిపించాలని, అనంతరం మాట్లాడుతూ.... గత 8సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు పదోన్నతులు 5సంవత్సరాలుగా బదిలీలు లేవని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని పదోన్నతుల ప్రక్రియను పునఃప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

## విద్యార్థులు భవిష్యత్తు కోసం ప్రణాళికలు రూపొందించుకోవాలి

**-జడ్పీటిసి, డిసిసిబి డైరెక్టర్, పాక్స్ చైర్మన్**

**కడ్తాల్, మార్చి 10 ప్రభాతవార్త :**
కడ్తాల్ పట్టణ కేంద్రంలోని కస్తూర్బా ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపల్ అనిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పదవ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథులుగా జడ్పీటిసి జరుపుల దశరథ్‌నాయక్, డిసిసిబి డైరెక్టర్ పాక్స్ ఛైర్మన్ గంప వెంకటేష్ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రుల గురువుల ఆశయాలకు అనుగుణంగా మంచిగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని వారు అన్నారు. అనంతరం పాఠశాల తరగతి గదులను మధ్యాహ్న భోజనశాలను పరిశీలించి, విద్యార్థులతో కలిసి ఆత్మీయ భోజనం నిర్వహించారు. వచ్చేనెల రోజుల సమయం పరీక్షా కాలం కాబట్టి ప్రణాళిక బద్దంగా చదువుతూ తమ లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు.



ఆత్మీయ భోజనం చేస్తున్న ప్రజా ప్రతినిధులు

## అంతా భ్రాంతియేనా..

### -అంతిరెడ్డిగూడ జి.పి ఎన్నికలపై స్టే ఇచ్చిన సుప్రీం కోర్టు

**నందిగామ మార్చి10,ప్రభాతవార్త :**
నందిగామ మండలం అంతిరెడ్డిగూడ గ్రామపంచాయతీకి జరగాల్సిన ఎన్నికలు సుప్రిం కోర్టు స్టే ఇవ్వడంతో మళ్లీ బ్రేకు పడింది...ఇటీవల కొన్ని రోజుల క్రితమే హైకోర్టు 8 వారాల్లో ఎన్నికలు జరపాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.ఈ నెపథ్యంలో మండల పరిషత్ అధికారి గిరిరాజ్ నేతృత్వంలో అంతిరెడ్డిగూడ గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియలో జనాభా ప్రాతిపదికపై తలమునకలైయ్యారు.ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో కొత్తగా ఏర్పడిన అంతిరెడ్డిగూడ, జంగోనిగూడ గ్రామాలలోని యువతి,యువకులు ఆయా పార్టీలకు చెందిన నాయకులు,ఆశావాహనులు ఎన్నికల బరిలో నిలిచేందుకు కసరత్తు ప్రారంభించారు.ఎట్టకేలకు ఎన్నికలు ప్రక్రియ పూర్తికాకముందే సుప్రీం కోర్టు స్టే ఇవ్వడంతో ఆశావాహనులు అయోమయంలో పడ్డారు. అర్ధాంతరంగా స్టే ఇవ్వడంపై అనుమానాలు రెకెత్తుతున్నాయి.

## ఎమ్మెల్సీగా బిజెపి బలపరిచిన అభ్యర్థిని గెలిపించండి

### : బిజెపి మండల అధ్యక్షుడు అనీల్



పూడూరు మండల ఎన్కెపల్లి ఆదర్శ పాఠశాలలో ఎమ్మెల్సీ ఓట్లను అభ్యర్థిస్తున్న మండల బిజెపి అధ్యక్షుడు అనీల్,తదితరులు

**పూడూరు, మార్చి 10, ప్రభాతవార్త :**
పాలమూరు,రంగారెడ్డి,హైద్రాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గం నుండి భారతీయ జనతాపార్టీ బలపరిచిన అభ్యర్థి ఎ వెంకట్ నారాయణరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని పూడూరు మండల బిజెపి అధ్యక్షుడు జాజుల అనీల్ ముదిరాజ్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం పూడూరు మండలం పరిధిలోని ఆయా గ్రామాల్లో ఉన్న జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులను కలిసి ఓట్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పేరుకు పోయిన ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషిచేసే తమ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటయ్య ముదిరాజ్,రవిందర్,మండల పార్టీ నాయకులు అంజనేయులు, ప్రసాద్, రాఘవేందర్,అశోక్,శ్రీశైలం,శేఖర్,మాణిక్యం మల్లేష్,ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యాలను ఎంచుకొని ఉన్నత శిఖరాలకు చేరాలి



**తాండూరు టౌన్ మార్చి10,ప్రభాతవార్త :**
తాండూరు పట్టణంలోని భాష్యం కళాశాల వీడ్కోలు వేడుక విజయసభ స్థానిక ఎంపిటి ఫంక్షన్ హాల్‌లో ఉత్సాహంగా నిర్వహించారు.ఈ వేడుకలో విద్యార్థుల సాంప్రదాయక నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా భాష్యం కళాశాల విద్యార్థిని ఢీ 13 టైటిల్ విన్నర్ నృత్యాలు అందరినీ ఆకర్షించాయి.ఈ సందర్భంగా తాండూరు ప్రాంతాంలో గత 18 సంవత్సరాలుగా సుమారు 25 వేల వరకు ఉచిత కంటి చికిత్సలు చేయించిన బసవ ఆప్టికల్స్ నాగరాజును కళాశాల వారు సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ పర్యాద రామకృష్ణ మాట్లాడుతూ.... విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరుకొని ఉన్నత శిఖరాలను చేరాలని భయం వీడితే విజయం సాధిస్తారని,నిరంతర పరిశ్రమ ద్వారా అద్భుత ఫలితాలు సాధించవచ్చుని దానికి నిదర్శనమే గత ఏడాది భాష్యం కళాశాల రాష్ట్ర స్థాయి ఫలితాలు అని ఇదే స్ఫూర్తితో విద్యార్థులు పోటీ పరీక్షల్లో సత్తా చాటీ తాండూరుకు గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. అదే విధంగా డాక్టర్ వెంకట సుబయ్య మాట్లాడుతూ...విద్యార్థి శక్తే జాతీయ శక్తి అని సమాజ శ్రేయస్సు కోసం మహానుభావుల స్ఫూర్తితో కృషి చేయాలని ఆకాంక్షించారు.అనంతరం సావిత్రి భాయి పూలే 126వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మహిపాల్ రెడ్డి,కళాశాల డైరెక్టర్ అజీత్ షిండే,అధ్యాపకులు వెంకట్ రెడ్డి,మల్లికార్జున్, శాంతయ్య, శ్రీనివాస్, భాను,శ్రీనివాస్,మధురిమ,పూర్ణిమ,శ్రుతి పాల్గొన్నారు.

## విద్యావనరుల కేంద్రంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి



సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు.

**బొంరాస్‌పేట్,మార్చి10,ప్రభాతవార్త :**
బొంరాస్‌పేట్ మండల విద్యావనరుల కేంద్రంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి ఆమే విగ్రహనికి పూలమాలవేసి నివాళ్ళు అర్పించి కార్యక్రమంను మండల ఉపాధ్యాయులు నిర్వహించారు.వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే సంఘ సంస్కర్త,భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలు, రచయిత్రి అన్నారు.ఆమే అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఆమే కృషి చేశారని కులమత భేదాలు లేకుండా సమాజానికి సేవ చేశారన్నారు.ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన మహిళా ఉద్యమకారిణి అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిఎచ్ఎం శ్రీహరిరెడ్డి,టీవివి రాష్ట్ర నాయకులు రవీందర్‌గౌడ్,ఉపాధ్యాయులు శ్రాంత్,ఉమాదేవి, శ్రీప్రియ, అనురాధ,సత్యవతి,అనుజుమ్,స్రవంతి,వెంకటేష్,మహేశ్వరప్ప,అలీమ్, ఈశ్వర్,సేవ్యనాయక్,శ్రీనివాస్,గౌస్,బావుసింగ్,పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**బషీరాబాద్,మార్చి10,ప్రభాతవార్త:**
ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కావాలంటె పిఆర్‌టియు టియస్ ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవ రెడ్డిని గెలిపించాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈశ్వర్ గౌడ్ అన్నారు.బషీరాబాద్ మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఈ సమాచారాన్ని చేరవేశారు.ఈనెల 13వ తేదిన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరుస సంఖ్య 11లో చెన్నకేశవ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేసే అభ్యర్థి గుర్రం అని అన్నారు.మహిళలకు ప్రత్యేక సెలవులు 90 రోజులు చైల్డ్ కేర్ సెలవులు.ప్రత్యేక ఆధికారాల పారదర్శక కౌన్సిలింగ్ విధానం.ఫిజికల్ సైన్స్ మరియు ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ పోస్టుల మంజూరి,30% పిఆర్‌సి సాధన,ఉద్యోగ విరమణ వయస్సు పెంపు సిపిఎస్ ఉద్యోగులకు డెత్ గ్రా డ్యూటీ,ఫ్యామిలీ పెన్షన్ వంటి అంశాలపై దృష్టి పెట్టి ఇక ముందు కూడా పిఆర్‌టియు సంఘం సమస్యలను పరిష్కారానికి ముందుంటుందని తెలిపారు.

# సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే

### - బిసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్‌కుమార్



సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీసీ సంఘం కన్వీనర్.

**తాండూరు, మార్చి 10, ప్రభాతవార్త:**
సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే అని జాతీయ బీసీ సంఘం కార్యవర్గ సభ్యులు, తాండూరు నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్‌కుమార్ అన్నారు. తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు తాండూరులో ఘనంగా నిర్వహించారు. బిసి సంక్షేమ సంఘం తాండూరు నియోజకవర్గ కన్వినర్ రాజ్‌కుమార్ ఆద్వర్యంలో తాండూరులో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అట్టడుగు వర్గాలు, మహిళలకు చదువు సంపద వంటి సమస్త హక్కులు నిరాకరింపబడిన మనదేశంలో, ఆనాటి సమాజపు కట్టుబాట్లను, సంప్రదాయాలను, ఆధిపత్యవార్గాలను దిక్కరించి భారతదేశ మొట్ట మొదటి ఉపాధ్యాయురాలుగా పాఠశాలలు ప్రారంభించిన సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. నేటి సమాజంలో విద్యార్థులు సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకోని ఆమె అడుగుజాడల్లో నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీపుల్స్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యానంద్ కుమార్, కళాశాల అధ్యాపకులు, బీసీ సంఘం నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### కొడంగల్‌లో

**కొడంగల్,మార్చి 10ప్రభాతవార్త :** సావిత్రిభాయి పూలే వర్ధంతి వేడుకలను శుక్రవారం కొడంగల్‌లో ఘనంగా నిర్వహించారు.స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో సావిత్రిభాయి పూలే చిత్రపటానికి అంబేద్కర్ యువజన సంఘం తాలూకా అధ్యక్షులు యు.రమేష్‌బాబు,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య,డివిఎంసి సభ్యులు కే.దస్తప్ప తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు భాతర దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి,స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన గొప్ప రచయిత్రి,భాతర దేశ తొలి మహిళా సంఘ సంస్కారిణి సావిత్రిభాయి పూలే అని అమె సేవలను కొనియాడారు.కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు జి.అశోక్ ,కళాకారులు బాలు,అన్నారం సాయిలు, చిన్నయ్య,అశోక్ తదితరులు పాల్గొన్నారు.



సావిత్రిభాయి పూలే వర్ధంతి సభలో పాల్గొన్న ప్రజా సంఘాల నాయకులు

## మున్సిపల్ పరిధిలో డ్రైనేజీ పనుల పరిశీలన



డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ కౌన్సిలర్ తదితరులు

**కొడంగల్,మార్చి 10ప్రభాతవార్త**
కొడంగల్ మున్సిపల్ పరిధిలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సహకారం, మున్సిపల్ చెర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి సమక్షంలో కొనసాగుతున్న డ్రైనేజీ పనులను మున్సిపల్ కౌన్సిలర్‌లు పరిశీలించారు.శుక్రవారం పట్టణంలోని 8వ వార్డులో కొనసాగుతున్న పనులను మున్సిపల్ కౌన్సిలర్‌లు మధుసుదన్‌యాదవ్, అంజద్‌కాన్,మాజీ సర్పంచ్ రమేష్‌బాబు తదితరులు పనులను పరిశీలించారు.గత నెలలో వార్డులో ఎమ్మెల్యే పర్యటనలో కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేదని కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగిందని,అదే సమయంలో త్వరలో డ్రైనేజీ పనులు ప్రారంబించేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగిందన్నారు.ఎమ్మెల్యే హామీ మేరకు కాలనీలో కొనసాగుతున్న పనులను పరిశీలించినట్లు వారు తెలిపారు.డ్రైనేజీ పనుల ప్రారంభం పట్ల కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మాణిక్‌రెడ్డిని గెలిపించుకుందాం

### -యుటీఎఫ్ ప్రధాన కార్యదర్శి గౌరారం గోపాల్



మాణిక్‌రెడ్డికి మద్దతుగా ప్రచారంలో పాల్గొన్న ఉపాధ్యాయులు.

**బొంరాస్‌పేట్,మార్చి10,ప్రభాతవార్త :**
విద్యారంగం,ఉపాధ్యాయ సమస్యల పరిష్కరం కోసం పాపన్నగారి మాణిక్‌రెడ్డిని ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలిపించుకుందాం అని బొంరాస్‌పేట్ మండల యుటీఎఫ్ ప్రధానకార్యదర్శి గౌరారం గోపాల్‌అన్నారు. హైదరాబాద్, రంగారెడ్డి,మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మాణిక్‌రెడ్డికి ఉపాధ్యాయులు తమ మొదటి ప్రధాన్యత ఓటువేసి గెలిపించాలన్నారు.శుక్రవారం నాడు మండల పరిధిలోని బొంరాస్‌పేట్,రేగడిమైలారం,చౌదర్‌పల్లి,చిల్‌ముల్‌మైలారం,దుద్యాల్ ఉన్నత పాఠశాలలతోపాటుగా గిరిజన ఆశ్రమపాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులకు వివరించడం జరిగిందని అయన తెలిపారు.సిపిఎస్,ఎన్ఈపి-2020ని రద్దు చేయాలన్నారు.భాషాపండితులు,పీఈటీలను కల్పించాలని అన్నారు. ప్రతి నెల ఒకటవ తేదిన జీతాలు చెల్లించాని,పెండింగ్‌లో ఉన్న బిల్లులనువెంటనే చెల్లించాలన్నారు.రెసిడెన్షియల్,కేజీబీవీ యుఆర్ఎస్‌లలో పని చేస్తున్న వారికి హెల్త్‌కార్డులు,పిఆర్‌సి జీఓను ఇవ్వాలన్నారు.కళశాలల్లో మౌళికవసతులను కల్పించాలని అయన కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాజశేఖర్, రాష్ట్ర కమిటి సభ్యులు రాజశేఖర్‌గౌడ్,కరుణాకర్,శ్రీధర్,మల్లేష్,నరేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా జాతీయ టెక్నో, కల్చరల్ సింపోజియం



ఏయూలో విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న వీసీ రామచంద్రం, అతిధి ప్రశాంత్

**ఘట్‌కేసర్, మార్చి 10, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో జాతీయ స్థాయి టెక్నో-కల్చరల్ సింపోజియం ఉత్సాహంగా జరుగుతున్నది. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి 4,500 కంటే ఎక్కువ రిజిస్ట్రేషన్లు జరుగగా 175 వివిధ సాంకేతిక, నాన్‌టెక్నికల్ అంశాలు నిర్వహిస్తున్నారు. యువ మేసధస్సులోని ప్రతిభను ఆవిష్కరించడం, ప్రదర్శించడమే లక్ష్యంగా ఇక్కడ జాతీయస్థాయి టెక్నో ఉత్సవం ప్రతియేటా నిర్వహిస్తున్నామని ఏయూ ఉపకులపతి రామచంద్రం పేర్కొన్నారు. హైదరాబాద్ హిటాచీ వంటరా టాలెంట్ అక్విజిషన్ మేనేజర్ నిడమర్తి ప్రశాంత్ శుక్రవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసి ప్రసంగించారు. సాంకేతిక పోటీల్లో పాల్గొనే విద్యార్థులకు టెక్నో సదస్సులు ఎంతగానో దోహదపడుతాయని ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా వివిధ అంశాల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో వీసీ రామచంద్రం, రిజిస్ట్రార్ సమీన్‌ఫాతిమా, సీఈఓ నీలిమ, పలు విభాగాల డీన్లు, విభాగాధిపతులు, కార్యక్రమ కన్వీనర్ టి.అనిల్‌కుమార్, కోకన్వీనర్ పి.రవికాంత్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శనలు ప్రతిభను వెలికి తీస్తాయి



సైన్స్ ఫేర్‌లో విద్యార్థులు

**షాబాద్, మార్చి 10, ప్రభాతవార్త :** వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులోని ప్రతిభను వెలికి తీసేందుకు దోహదపడుతాయని పోతుగల్ ఉన్నత పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ఫేర్‌లో షాబాద్ మండలం పోతుగల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నిఖిత, కృపాకర్, సాయికుమార్‌లు సైన్స్ ఫేర్‌లో పాల్గొన్నారు. ఈసందర్భంగా హెచ్ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారన్నారు. ప్రభుత్వం పాఠశాలల్లో ప్రైవేట్‌కు దీటుగా విద్యను బోధిస్తున్నట్లు తెలిపారు.

## దేశ సంస్కృతి, ఆచారాలను పెంపొందించాలి



చౌదరిగూడ ఎస్ఎన్ఆర్‌జిఐలో విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేస్తున్న డైరెక్టర్ క్రిష్ణారెడ్డి

**ఘట్‌కేసర్, మార్చి 10, ప్రభాతవార్త:**
భారతదేశ ఆచార, వ్యవహారాలకు ప్రపంచ వ్యాప్తంగా విశేషమైన ప్రాముఖ్యత ఉందని ఎన్ఎన్ఆర్‌జిఐ డైరెక్టర్ సివి.క్రిష్ణారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ నల్ల నర్సింహ్మారెడ్డి సమీకృత అటానమస్ కళాశాలలో శుక్రవారం టెక్, ఫార్మ సంప్రతి రెండో రోజు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు దేశ సంస్కృతిని ఉట్టిపడేవిధంగా, రాష్ట్ర సంస్కృతిని పెంపొందించే నృత్యాల ప్రదర్శనను ఉత్సాహంగా జరిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో అభివృద్ధి చెందుతూ దేశ అభివృద్ధికి ఏవిధంగా తోడ్పాటును అందిస్తున్నారో తెలియజేశారు. డైరెక్టర్ క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఏస్థాయిలో ఉన్నా దేశ సంస్కృతి, సాంప్రదాయాలను మరువకూడదన్నారు. టెక్, ఫార్మ సంప్రతిలో పాల్గొంటున్న విద్యార్థులు అవసరమైన సదుపాయాలు కల్పించామని తెలిపారు. ఈసందర్భంగా వివిధ అంశాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆయన ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో కళాశాల వైస్ ప్రెసిడెంట్ నరేందర్‌రెడ్డి, కళాశాల మహిళా విభాగం కన్వీనర్ రశ్మి త్రివేది, పలు విభాగాల డీన్లు, విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గుర్రం చెన్న కేశవరెడ్డిని గెలిపించండి

**కీసర,మార్చి10,ప్రభాతవార్త:**
పిఆర్‌టియు టిఎస్ అభ్యర్థి గుర్రం చెన్న కేశవరెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మల్లిఖార్జున్ కోరారు.శుక్రవారం మండల కేంద్రమైన కీసరలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అలుగుబెల్లి నర్సిరెడ్డి,కూర రఘోత్తమ్‌రెడ్డిలు పట్టభద్రుల ఎన్నికల్లో గెలుపు పోటీలో లేని సురభి. వాణిదేవి,పల్లె రాజేశ్వర్‌రెడ్డిలు ఒక్కసారిగా సీపీఎస్ ఉద్యోగుల మద్దతుతో మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే గెలుపు తీరం చేరడం జరిగిందని గుర్తు చేశారు.అదే ఐక్యతతో గుర్రం చెన్న కేశవరెడ్డిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవూఫ్,రాష్ట్ర కార్యదర్శి శ్రావణ్‌కుమార్,ఆర్థిక కార్యదర్శి శివాజీ,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ,వంగేటి వెంకట్‌రెడ్డి,అసోసియేషన్ అధ్యక్షులు సుధాకర్,కార్యదర్శి చంద్రశేఖర్,కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతుకను ఎమ్మెల్సీగా గెలిపించాలి



కొడంగల్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న నాయకులు

**కొడంగల్,మార్చి 10ప్రభాతవార్త**
ప్రశ్నించే గొంతును పెద్దల సభకు పంపిస్తే ప్రభుత్వంతో పోరాడి ఉద్యోగ, ఉపాద్యాయ సమస్యల పరిష్కారం అవుతాయని యువజన కాంగ్రేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రేస్ పార్టీ బలపరిచిన హర్షవర్దన్‌రెడ్డికి మద్దతుగా యువజన కాంగ్రేస్ నాయకులు ప్రచారం నిర్వహించారు.శుక్రవారం కొడంగల్ పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర,బాలికల ఉన్నత పాఠశాల,ప్రభుత్వ జూనియర్ కళాశాల,కేజీబీవీ పాఠశాలతో పాటు మండల పరిధిలోని హస్నాబాద్ ఉన్నత పాఠశాలల్లో వాల్ పోస్టర్ రిలీజ్ చేసి ఎమ్మెల్సీ అభ్యర్థి గాల్‌రెడ్డి హర్షవర్దన్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్,పట్టణ కార్యదర్శి రాము,బూత్ కమిటీ సభ్యులు సవారి దస్తప్ప తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో మహిళలకు సమప్రాధాన్యత ఉండాలి



ఘట్‌కేసర్ జడ్పీహెచ్ఎస్‌లో టీచర్లను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్

**ఘట్‌కేసర్, మార్చి 10, ప్రభాతవార్త:**
సమాజంలో ఏలాంటి వివక్ష లేకుండా మహిళలు రాణించడం ద్వారా దేశం అభివృద్ధి చెందుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టీచర్లను ఆమె సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనితతో పాటు పలువురు ఉపాధ్యాయురాళ్లను శాలువాలతో సన్మానించి పూల మొక్కలను అందజేశారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి టీచర్లకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు వివిధ రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తూ దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటుతున్నారని ఆమె పేర్కొన్నారు. అంతరిక్షం, క్రీడలు, శాస్త్ర సాంకేతిక, వైద్య, రక్షణ, ఇంజనీరింగ్ రంగాల్లో మహిళలు సాధిస్తున్న పురోగతి దేశానికి గర్వకారణమన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ఆత్మస్థైర్యంతో రాజకీయంగా, సామాజికంగా ముందుకు వెళ్లాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నస్రీన్‌సుల్తానా, టీచర్లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం : కొండల్ రెడ్డి



అవుశాపూర్‌లో బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ చేస్తున్న మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 10, ప్రభాతవార్త:**
సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు గొప్ప వరమని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్ గ్రామంలో శుక్రవారం గ్రామానికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఇరువురికి బీఆర్ఎస్ నాయకులు పంపిణీ చేశారు. గ్రామానికి డి. బాస్కర్‌కు 30 వేల రూపాయల చెక్కును, సయ్యద్ బాబాకు 60 వేల రూపాయల చెక్కును బాధితులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఏలుసాని అయిలయ్య యాదవ్, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు డొంకెని బిక్షపతి గౌడ్, మాజీ ఎంపీటీసీ కొట్టి గోపాల్ రెడ్డి, పంచాయతీ వార్డు సభ్యుడు బొడిగే శ్రీనివాస్ గౌడ్, వీరేశం, శ్యామ్‌రావు, బాబు గౌడ్, కొట్టి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

### -చైర్మన్ కొండల్ రెడ్డి



నారపల్లిలోని 17 వ వార్డులో ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్యశిబిరాన్ని సందర్శించి పర్యవేక్షిస్తున్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 10, ప్రభాతవార్త:**
కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని నారాపల్లి 17 వ వార్డులో కొనసాగుతున్న కంటి వెలుగు వైద్యశిబిరాన్ని శుక్రవారం చైర్మన్ సందర్శించి పరిశీలించారు. కంటి వెలుగు ద్వారా అన్ని వర్గాల ప్రజలకు ఉచితంగా కంటిపరీక్షలు నిర్వహించి, అవసరమైనవారికి కంటి అద్దాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి గర్భిణీలకు కోడిగుడ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కౌన్సిలర్ సుర్వీ సుధాలక్ష్మి, రవీందర్ గౌడ్, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ. అక్రం అలీ, నాయకులు సుర్వీ శ్రీనివాస్ గౌడ్, అబ్బవతి నర్సింహ, మోటుపల్లి శ్రీనివాస్, కొమ్మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పరుశురాం, కంటి వైద్యనిపుణులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కుక్కలు, కోతుల బెడదను నివారించాలని తీర్మానం

**ఘట్‌కేసర్, మార్చి 10, ప్రభాతవార్త:**
గ్రామపంచాయతీ పరిధిలో కోతులు, కుక్కల సమస్యను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని పాలకవర్గం నిర్ణయించింది. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్ గ్రామపంచాయతీ సాధారణ సమావేశం శుక్రవారం సర్పంచ్ నిరుడి గీతా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా గ్రామంలోని పలు సమస్యలపై ప్రజాప్రతినిధులు, అధికారులు చర్చించి అవసరమైన తీర్మాణాలను ఆమోదించారు. కుక్కలు, కోతులతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు వస్తున్నాయని వాటి నివారణకుగా వెంటనే చర్యలు చేపటాట్టలని పాలకవర్గం తీర్మాణం చేసింది. గ్రామంలో అవసరమైన చోట్ల వీధి దీపాలను ఏర్పాటు చేసి డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మించాలని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో గ్రామకార్యదర్శి లింగారెడ్డి, ఎంపిటిసి నిరుడి రామారావు, ఉపసర్పంచ్ కట్ట సత్యనారాయణగౌడ్, వార్డుసభ్యులు హరీష్, జంగయ్య, కృష్ణ, లత, శశిరేఖ, నాగమణి, సిబ్బంది పాల్గొన్నారు.



వెంకటాపూర్ పంచాయతీ సమావేశంలో పాల్గొన్న సర్పంచ్ గీతా శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు